
క్లుప్తంగా

9నుంచి కాజీపేట దర్గా ఉర్సు



హన్మకొండ అర్బన్: ఈనెల 9నుంచి 15వ తేదీ వరకు జరగనున్న కాజీపేట దర్గా ఉర్సు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశించారు. ఈమేరకు కలెక్టరేట్‌లో పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్, కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ వరంగల్ మేయర్ సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి ఉర్సు ఉత్సవాలపై అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఉత్సవాలకు విజయవంతం చేయాలని చెప్పారు. సమావేశంలో దర్గా పీఠాధిపతి కుస్రుపాషా, కమిటీ ప్రతినిధులు బక్కర్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ తదితరులు పాల్గొన్నారు.
హన్మకొండ: బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి వినయ్‌భాస్కర్ ఆహ్వానించారు.

దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ



హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఆరుగురు దివ్యాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా బీఆర్‌ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అరూరి విశాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరూరి రమేష్, సర్పంచ్ సంపత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. కాగా, తన జన్మదినాన్ని పురస్కరించుకుని 27మంది అనాథ విద్యార్థులను దత్తత తీసుకుంటున్నట్లు అరూరి విశాల్ ప్రకటించారు. ఇంటర్ పూర్తయ్యే వరకు వారి చదువు బాధ్యత తనదేనని పేర్కొన్నారు.

ఇళ్ల స్థలాలు గుర్తించాలి



హన్మకొండ అర్బన్: సొసైటీల్లో లేని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వెంటనే అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సూచించారు. ఈమేరకు ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, సిక్స్‌మెన్ కమిటీ, యూనియన్ నాయకులతో కలిసి హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు బుధవారం లేఖలు అందజేశారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ త్వరలో నగరానికి మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో కమిటీ ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన, ఎంపిక ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ బీఆర్.లెనిన్, కో కన్వీనర్లు బొక్క దయాసాగర్, వేముల నాగరాజు, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్, మేయర్ గుండు సుధారాణి, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ ఉన్నారు.

10న గద్దర్ సంస్మరణ సభ



ఖిలా వరంగల్: ఈనెల 10న సాయంత్రం తూర్పుకోట హనుమాన్ జంక్షన్‌లో జరగనున్న ప్రజా గాయకుడు గద్దర్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని సీపీఐ కార్యవర్గ సభ్యుడు తక్కళ్లపెల్లి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో సీఐటీయూసీ, తెలంగాణ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు దామెర కృష్ణ అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గద్దర్ సంస్మరణ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషుమియా, పనాస ప్రసాద్, గన్నారం రమేష్, దండు లక్ష్మణ్, కృష్ణ, వసంత, శాంతి, శారద, సరోజన, మంజుల, రజిత, ఎల్లమ్మ, నిహారిక, రవళి, సరోజన, లలిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత భాషా దినోత్సవం

హన్మకొండ అర్బన్: ప్రపంచ భాషలన్నింటికీ మాతృక అయిన సంస్కృత భాషా దినోత్సవాన్ని ప్రపంచ భాషా దినోత్సవంగా హనుమకొండ వడ్డేపల్లిలోని పింగిళి జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ భారత ప్రధాని మోదీ సంస్కృత భాష, దాని వైభవం, ప్రాముఖ్యత, ప్రాధాన్యత గురించి వివరించారు. సంస్కృత అధ్యాపకురాలు గంగిశెట్టి శ్రీవిద్య మాట్లాడుతూ సంస్కృత భాష మాట్లాడితే శరీరంలో 72రకాల కదలికలు వస్తాయని చెప్పారు. అధ్యాపకులు మహిపాల్, రమణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కృష్ణవేణి, వసంత, మంజుప్రద, రజిత, రాజేంద్రప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణుడి జన్మాష్టమి వేడుకలను నగర వ్యాప్తంగా పలు పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించారు. ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. శ్రీకృష్ణుడి జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.

- సాక్షి నెట్‌వర్క్



ప్రశాంత్‌నగర్‌లోని తేజస్వి హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు



వరంగల్ ఎల్‌బీనగర్ కాశిబుగ్గ శ్రీచైతన్య పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు



హనుమకొండలోని గురుకుల్ పాఠశాలలో గోకులాష్టమి వేడుకలు





శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు



బన్ను రిహాబిలిటేషన్ సెంటర్‌లో వేడుకలు



నయీంనగర్‌లోని తేజస్వి హై స్కూల్‌లో గోపికలు, కృష్ణుడి వేషధారణలో..



హనుమకొండ భవానీనగర్‌లోని సన్‌షైన్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



కాజీపేట బాపూజీనగర్‌లోని కృష్ణుడి వేషధారణతో ఆపిల్ ప్లే స్కూల్ చిన్నారులు



నయీంనగర్: ఎలైట్ స్కూల్‌లో..



వరంగల్ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో..

జేఎల్‌ఎంకు ఘన సన్మానం

హన్మకొండ: ఎంతో ధైర్య సాహసాలతో చెరువులో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డివిజన్ చెల్పూర్ జూనియర్ లైన్‌మెన్‌ను తెలంగాణ స్టేట్ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు సన్మానించారు. హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్ అతిథి గృహంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు దుర్గం మల్లేశం, గంగరాజు, సత్యం, శివ ప్రసాద్, మొగిలయ్య, రవీశ్, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, గిరికుమార్, సందీప్ పాల్గొన్నారు.



వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న నాయకులు

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

వరంగల్: ఇటీవల కురిసిన భారీ వర్షాల సందర్భంగా పిడుగులు పడి మరణించిన కూలీల కుటుంబాలకు రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తెలిపారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో సమగ్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని చేసి అమలుకు చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో సూచించారు.

సంక్షిప్తంగా

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

కాజీపేట అర్బన్: మాదిగలకు బీజేపీ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, ఈనెల 18నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హంటర్‌రోడ్డులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీ.. 9 ఏళ్లు గడుస్తున్నా అతీగతి లేదని ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు జన్ను దినేష్ మాదిగ, సుకుమార్ మాదిగ, శ్రీనివాస్, సూరన్న, మంద చిన్న రాజు పాల్గొన్నారు.

హరితవనంగా తీర్చిదిద్దాలి

విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణాన్ని హరితవనంగా తీర్చిదిద్దాలని కళాశాల ప్రిన్సిపాల్ ధర్మేంద్ర విద్యార్థులకు సూచించారు. హరితహారంలో భాగంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కలిసి బుధవారం పలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కళాశాల ఆవరణలో విరివిగా మొక్కలు నాటి ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, నాటిన ప్రతిమొక్కను సంరక్షించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అరుణ్‌ప్రభాత్, లెక్చరర్లు మాధవి, విజయనిర్మల, కిరణ్మయి, మాలతీదేవి, శ్రీనివాస్, యాకూబ్, శ్రీదేవి, పూర్ణిమ, రాజ్‌కుమార్, చిరంజీవి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఫీజుల వివరాలు నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలి

విద్యారణ్యపురి: జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లోని ఫీజుల వివరాలు నోటీస్ బోర్డుపై ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని, భావితరాల భవిష్యత్తును కాపాడాలని తెలంగాణ బహుజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు చంటి ముదిరాజ్, రాష్ట్ర కన్వీనర్ ప్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారం అభిలాష్ కోరారు. ఈమేరకు హనుమకొండ డీఈఓ ఎండీ.అబ్దుల్‌హైని బుధవారం కలిసి వినతపత్రం అందజేశారు. కార్యక్రమంలో అడ్వకేట్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నమిండ్ల హరీష్, బాధ్యులు అఖిల్, మహిపాల్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సేవ, క్రమశిక్షణతోనే గుర్తింపు

రామన్నపేట: సేవ, క్రమశిక్షణతోనే గుర్తింపు లభిస్తుందని, ఈక్రమంలో యాంత్రిక జీవితంలో విద్యార్థులను సమాజసేవలో మమేకం చేసే గొప్ప ప్రయత్నమే ఎన్ఎస్ఎస్ అని ఏవీవీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజంగరెడ్డి అన్నారు. ఏవీవీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన వలంటీర్లకు ఎన్ఎస్ఎస్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భుజంగరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌తో అనేక ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సంజీవ, గోపి, అధ్యాపకులు అనిత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

హసన్‌పర్తి: వరద బాధితులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు సంగాల విక్టర్ బాబు పిలుపునిచ్చారు. గ్లోబల్ కోలాబరేటివ్ ఇన్సియేటివ్స్ ఆధ్వర్యంలో భీమారంలోని నవయుగ కాలనీ ముంపు బాధితులకు బుధవారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్లోబల్ కోలాబరేటివ్ ఇన్సియేటివ్స్ సంస్థ అధినేత కరగాని ప్రవీణ్, పాస్టర్ మత్తయి, జయ కిశోర్, గడ్డం భాగ్యలక్ష్మి, సంగాల అనిల్, గడ్డం భగత్ పాల్గొన్నారు.

విష్ణుపురిలో పోషణ మాసోత్సవాలు

కాజీపేట: పోషణ్ అభియాన్ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా కాజీపేట 63వ డివిజన్ విష్ణుపురికాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి ఆధ్వర్యంలో చిన్నారులు, బాలింతలకు బాలామృతం పంపిణీ చేశారు.

కాంగ్రెస్ టికెట్ కిరణ్‌గౌడ్‌కు కేటాయించాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి, నిరుద్యోగ ఉద్యమ నాయకుడు, తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ నేత సోల్తి కిరణ్‌గౌడ్‌కు పరకాల శాసనసభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణపతి డిమాండ్ చేశారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద బుధవారం వారు మాట్లాడారు. టికెట్ ఇవ్వకపోతే ఆమరణ దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం నాయకులు రాజేందర్, అన్వేష్, కల్యాణ్, విష్ణు, మనోజ్, వినోద్, కళ్యాణ్, కార్తీక్, లక్ష్మణ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నగర అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలి

వరంగల్: 40ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని కాశిబుగ్గకు చెందిన కాంగ్రెస్ నాయకుడు కూచన రవీందర్ కోరారు. ఈమేరకు గాంధీ భవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు.

వినయ్‌భాస్కర్ గెలుపునకు కృషి చేయాలి

కాజీపేట: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించడానికి కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ భాస్కర్ కోరారు. కాజీపేటలోని పార్టీ కార్యాలయంలో 47వ డివిజన్ బీఆర్‌ఎస్‌వీ కమిటీని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మర్యాల కృష్ణ, మైలారం శంకర్, పోతుల సాంబయ్య, వేణు, అఫ్జల్, విజయ్ పాల్గొన్నారు.

8న నేతాజీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు

కాజీపేట: కాజీపేట మండలం సోమిడి గ్రామ శివారులోని నేతాజీ ఫార్మసీ కళాశాలలో శనివారం బీఫార్మసీ, బీఎస్సీ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ రాకేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ కంపెనీ ప్రతినిధులు హాజరై 200 మందిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్‌గా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

హసన్‌పర్తి: విద్యుదాఘాతానికి గురై ఓ ఎద్దు మృతి చెందిన ఘటన హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లిలో బుధవారం జరిగింది. బైరాన్‌పల్లికి చెందిన పిడుగు దేవేందర్‌కు సంబంధించిన ఎద్దు ఉదయం మేతకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడింది.

గణేష్‌నగర్ కాలనీ కమిటీ ఎన్నిక



కరీమాబాద్: వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని గణేష్‌నగర్ (శాకరాశికుంట) కాలనీ అభివృద్ధి, వెల్ఫేర్ కమిటీ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇండ్ల రవి, గౌరవ అధ్యక్షుడిగా ముత్యాల విజయ్, ఉపాధ్యక్షుడిగా ఆకోజు వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా దొంతి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా అకోజు నాగరాజు, కోశాధికారిగా బండి సంపత్, ఉప కోశాధికారిగా అప్పల సాయికృష్ణ, ఆర్గనైజర్లుగా నరేష్, పురుపోత్తం ఎన్నికయ్యారు. కమిటీ ముఖ్య సలహాదారులుగా గోరంటల సాంబయ్య, సిరికొండ సతీష్, వీరగోని రాజు, కూచన రమేష్, వీణవంక మల్లయ్య, దేవాచారి, కార్యవర్గ సభ్యులుగా మేరుగు కిరణ్, చెక్కిలీల శ్రీనివాస్, బాలవేణి రవి, వంచనగిరి కిషోర్, సమ్మయ్య, వంశీకృష్ణ తదితరులను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బీసీ సింహగర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నయీంనగర్: ఈనెల 10వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించనున్న బీసీ సింహగర్జన సభ వాల్‌పోస్టర్లను కుడా కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ బుధవారం ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'వ్యాపారుల' దోపిడీని అరికట్టాలి

కరీమాబాద్: వరంగల్ కూరగాయల మార్కెట్‌లో కూరగాయల వ్యాపారుల దోపిడీని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరారు. ఈమేరకు వరంగల్ అడిషనల్ కలెక్టర్ శ్రీవత్సకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ లక్ష్మీపురం మార్కెట్‌కు వచ్చే రైతులను వ్యాపారులు నిలువు దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో జరుగుతున్న అవినీతి, దోపిడీపై విచారణ జరిపి సదరు కమీషన్ ఏజెంట్ల లైసెన్స్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు ఓదెల రాజయ్య, జండా అంబయ్య, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, రాజు, రవీందర్ పాల్గొన్నారు.



శ్రీవత్సకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తాగునీటి ఎద్దడిని నిరసిస్తూ ఆందోళన



ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

కాజీపేట: వర్షాకాలంలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం తగదని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ విమర్శించారు. కాజీపేట 63వ డివిజన్ విష్ణుపురి కాలనీలోని వాటర్ ట్యాంక్ ఎదుట బీజేపీ కార్యకర్తలు బుధవారం ఆందోళన నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ బిందెలతో ర్యాలీగా వచ్చి వాటర్ ట్యాంక్ ఎదుట బైటాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ వాడకో మద్యం షాపు ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. వారంలో ఒకరోజు తాగునీటిని అందించడంలో విఫలమైందని ఎద్దేవా చేశారు. ఆందోళన కార్యక్రమంలో నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్‌హెచ్‌ఎం దీక్షలు

ఎంజీఎం: ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. డీఎంహెచ్‌ఓ కార్యాలయం వద్ద ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక దీక్ష బుధవారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారుగా 16 వేల మంది ఉద్యోగులు 23ఏళ్ల నుంచి పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది మోకాళ్లపై నిలబడి ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్‌కన్నా, ఉపాధ్యక్షుడు దామెరకృష్ణ, వెంకటేష్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు, నాయకులు

ఔట్ సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, ఉద్యోగులు

వరంగల్ అర్బన్: తమను క్రమబద్ధీకరించాలని బల్దియా అవుట్ సోర్సింగ్ కార్మికులు, సిబ్బంది కోరారు. ఈమేరకు పలు కార్మిక సంఘాల నాయకులతో కలిసి హనుమకొండలోని కుడా కార్యాలయంలో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్రమంలో కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రవి, జీడబ్ల్యూఎంసీ అధ్యక్షుడు రాజేష్ కన్నా, డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు పడాల రామ్మూర్తి, ఎలక్ట్రీషియన్ విభాగం నాయకులు రవితేజ, సురేందర్, మేకల సమ్మయ్య, లెల్లెల కిరణ్, సాంబరాజు పాల్గొన్నారు.

కాంట్రాక్టు లెక్చరర్ల రిలే నిరాహార దీక్షలు

కేయూ క్యాంపస్: తెలంగాణలోని యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం కేయూ సెక్రటరీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ రమేష్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1,445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని సూచించారు. దీక్షలో కాంట్రాక్టు లెక్చరర్లు స్వప్న, లక్ష్మి, రాజన్‌బాబు, తదితరులు కూర్చున్నారు.



రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు

నిధుల కుదింపుతో కూలీలకు 'ఉపాధి' కరువు



నిరసన తెలుపుతున్న నాయకులు

కాశిబుగ్గ: కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని, ఉపాధి హామీ పథకం నిధుల కుదింపుతో గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి కరువు అవుతుందని సీపీఎం కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్‌అహ్మద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కాశిబుగ్గ చౌరస్తాలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎదురు చూస్తున్న తరుణంలో ఉపాధి పథకానికి నిధుల కేటాయింపులు తగ్గించడంతో కూలీల బతుకులు ఆగం అవుతాయని వాపోయారు. సురేష్, సుమన్, రమేష్, కల్పన, సుభద్ర, రమాదేవి, సరస్వతి, దామోదరచారి, శంకర్, నజీర్, ముక్తార్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

కేయూ క్యాంపస్: రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న కేయూ హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ మనోహర్‌ను బుధవారం పలువురు సన్మానించారు. కేయూ హిస్టరీ విభాగం ప్రొఫెసర్ కనకరత్నం, రిటైర్డ్ ప్రొఫెసర్ విజయబాబు, అధ్యాపకులు రాజ్‌కుమార్, కృష్ణ, సుమంత్, రహీం, నరేందర్ పాల్గొన్నారు.

డాక్టర్ ఎం.రాంబాబుకు..

విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటనీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న డాక్టర్ ఎం.రాంబాబును కళాశాలలో బాటనీ, జువాలజీ విభాగం అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సన్మానించారు.

శ్రావణమాస పోచమ్మ బోనాలు



ఖిలా వరంగల్: అల్లీపురంలో బోనాలతో మహిళలు



మడికొండ: మొక్కులు సమర్పిస్తున్న భక్తులు

ఖిలా వరంగల్: శ్రావణమాసం సందర్భంగా ఖిలా వరంగల్ తూర్పుకోట పోచమ్మ దేవాలయంలో, అల్లీపురంలో బుధవారం పోచమ్మతల్లి బోనాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి చేరుకుని మొక్కులు సమర్పించారు. యాట పోతులు, కోళ్లను బలిచ్చారు. కార్యక్రమంలో సురేష్, విజయ్, వాసు, చందర్, ఉమేష్ పాల్గొన్నారు.

మడికొండలో..

మడికొండ: గ్రేటర్ పరిధిలోని మడికొండలోని ఎంఎస్ఆర్‌నగర్‌లో పోచమ్మ బోనాలను స్థానికులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి బయలుదేరి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, గాండ్ల భిక్షపతి, వినోద్, అనిల్, ఉపేందర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



హసన్‌పర్తి: హసన్‌పర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1973 -74లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం జరిగింది. 50 ఏళ్ల తర్వాత అందరు ఒకచోట కలుసుకుని గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. అనంతరం, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాక్టర్ అరవింద్, డాక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ డాక్టర్ సత్యనారాయణ, అశోక్, ఐలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సమ్మయ్య, చేరాలు తదితరులు పాల్గొన్నారు.